మాజీ డీజీపీని సన్మానిస్తున్న ఆలయ అర్చకులు, అధికారులు

కేతకీలో మాజీ డీజీపీ ప్రత్యేక పూజలు

ఝరాసంగం, నవంబర్ 25: కార్తిక మాసాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం మాజీ డీజీపీ దినేశ్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతి సమేత సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేతకీ ఆలయ అధికారులు మాజీ డీజీపీని శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హన్మంతు, ఎస్‌ఐ నరేశ్, ఆలయ అధికారులు, అర్చకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ: ఇద్దరికి గాయాలు

ఝరాసంగం, నవంబర్ 25: రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని బర్ధిపూర్ గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝరాసంగం వైపు నుంచి పొట్టి పల్లి గ్రామానికి బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని వెనుక నుంచి మహారాష్ట్రకు చెందిన వ్యక్తి బైక్‌ను అజాగ్రత్తతో అతివేగంగా నడిపి బలంగా ఢీ కొట్టడంతో ఇరువురికి తీవ్రగాయాలు అయ్యాయి. వారిని అక్కడున్న ప్రజలు వెంటనే దవాఖానకు తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

సిర్గాపూర్, నవంబర్ 25: మండలంలోని సుల్తానాబాద్ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు సిర్గాపూర్ ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి సోమవారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం రాత్రి సిబ్బందితో వెళ్లి రైడ్ చేయగా ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వీరి వద్ద నుంచి రూ.1,300 నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

నిబంధనలు పాటించని దవాఖానల సీజ్

గుమ్మడిదల, నవంబర్ 25: మండలంలోని పాలు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుండటంతో మండల వైద్యాధికారి వాటిని సీట్ చేశారు. సోమవారం మండలంలోని అన్నారం బీబీఎల్ ప్రైవేట్ దవాఖాన నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తుండటంతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీదేవి ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్ ఈ దవాఖానను సిజ్ చేశారు. ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న నాలుగు దవాఖానలను కూడా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు దవాఖానలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఈద్గా కమిటీ అధ్యక్షుడి కుటుంబానికి పరామర్శ

జహీరాబాద్, నవంబర్ 25: జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా కమిటీ మాజీ అధ్యక్షుడు, సంఘ సేవకుడు సర్దార్ ఖురేషీ కుటుంబ సభ్యులను సోమవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పరామర్శించారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు నామ రవికిరణ్, యాకుబ్, మొహిజోద్దీన్, ఖలీల్, ముర్తజా, జాకీర్ ఉన్నారు.

పాండురంగ ఉత్సవాలు ప్రారంభం

మునిపల్లి, నవంబర్ 25: మండలంలోని అంతారం గ్రామంలో పాండురంగ ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవాలకు ప్రారంభం రోజే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చి పాండురంగను దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. మంగళవారం, బుధ, గురు వారాల్లో భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

రాయ సముద్రం చెరువులో చేప పిల్లలు విడుదల

రామచంద్రపురం, నవంబర్ 25: డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువులో ఫిషరీస్ అధికారులు, మత్స్యకారులతో కలిసి కార్పొరేటర్ పుష్పానగేశ్ 38 వేల చేప పిల్లలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ కపూర్, నవీన్ గౌడ్, హాబీబ్, శ్రీను, గాంధీ, శ్రీరాములు, మల్లేశ్, శ్రీకాంత్ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్: లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, నవంబర్ 25: అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసానిస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని సజ్జాపూర్ తండాకు చెందిన రాథోడ్ అన్ని బాయి, గోప్యనపల్లికి చెందిన గీత, మన్నాపూర్‌కు చెందిన రాహుల్, విఠలనాయక్‌తండాకు చెందిన చందు, హమాలీ కాలనీకి లక్ష్మి, అల్లీపూర్‌కు చెందిన సల్మా పర్వీన్, న్యాల్‌కల్ మండలం మిర్జాపూర్‌కు చెందిన అలియా అంజూమ్‌లకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.4.23 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్‌కల్ మండలాల అధ్యక్షుడు తట్టు నారాయణ, సంజీవ్‌రెడ్డి, రవీందర్, నాయకులు యాకుబ్, పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, యాకుబ్, ఈశ్వర్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కోహీర్‌లో..

కోహీర్, నవంబర్ 25: కోహీర్‌తోపాటు దిగ్వాల్, నాగిరెడ్డిపల్లి, పైడిగుమ్మల్, కొత్తూర్, మనియార్‌పల్లి, సజ్జాపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జహీరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. దవాఖానల్లో వైద్య సేవల కోసం రూ.3,44,000లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సదాశివపేట, నవంబర్ 25: రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ మాధురి ఆదేశించారు. సోమవారం సదాశివపేట పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని భోజనశాల, స్టోర్ రూమ్‌లను పరిశీలించి, భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ మెనూ ప్రకారం, నాణ్యమైన, శుభ్రమైన భోజనం అందించాలన్నారు. తాజా కూరగాయలు, గుడ్లను వాడాలని ఆదేశించారు. తహసీల్దార్ సరస్వతి, మున్సిపల్ కమిషనర్ ఉమ, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నారాయణఖేడ్: సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నవంబర్ 25: మండలంలోని సంజీవన్‌రావుపేట్ గ్రామానికి చెందిన సాబా బేగానికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యాలయంలో ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులను మంజూరు చేయించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పేదలకు అండగా ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా మాజీ సభ్యుడు రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ భూపాల్, నాయకులు విజయ్, పోచయ్య, శ్రీధర్ పాటిల్, సత్యం, గణపతి, దస్తగిరి పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో..

సిర్గాపూర్, నవంబర్ 25: మండలంలోని గోసాయిపల్లి గ్రామానికి చెందిన సుమలత దవాఖాన వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.12 వేల చెక్కును నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయాగౌడ్, నాయకులు సత్యనారాయణగౌడ్, గంగారం, నాగభూషణం, నర్సింహులు, మల్గొండ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండలంలోని చీమల్‌పాడ్ గ్రామంలో సంగమ్మ ఇటీవల మరణించింది. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యాన్నిచ్చారు. మాజీ సర్పంచ్ బసిరెడ్డి, నాయకులు బస్వరాజ్, ప్రకాశ్‌పాటిల్, లక్ష్మణ్‌గొండ, రాజు, పండరి, నాథరావు, వెంకట్‌రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అధికారుల ఆహ్వానం

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు ఆహ్వానపత్రం అందజేస్తున్న పీఆర్ అధికారులు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 25: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో సంగారెడ్డి నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులకు హాజరు కావాలని అధికారులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు ఆహ్వానం పలికారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క లెటర్ ప్యాడ్‌తో కూడిన ఆహ్వాన పత్రాలను పంచాయతీరాజ్ శాఖ అధికారులు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంజీఎన్ఆర్ఈజీఎస్, సీఆర్ఆర్ కింద రూ.2,750 కోట్లతో బడ్జెట్ అంచనాలు రూపొందించినట్లు వివరించారు. నియోజకవర్గంలో సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపడుతామని పేర్కొన్నారు. 2025 మార్చి నాటికి పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ జగధీశ్వర్, డీఈ దీపక్‌కుమార్, ఏఈ అరవింద్, ఏఈలు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో గ్యాస్ట్రో, లివర్ సెంటర్ ప్రారంభం

హాజరైన కలెక్టర్ వల్లూరు క్రాంతి

గ్యాస్ట్రో, లివర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ క్రాంతి, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 25: పట్టణ ప్రజలకు అందుబాటులో గ్యాస్ట్రో, లివర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషదాయకమని ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సన్‌రైజ్ దవాఖాన ఎదురుగా అక్షర గ్యాస్ట్రో, లివర్ సెంటర్‌ను కలెక్టర్ వల్లూరు క్రాంతి, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ, డాక్టర్ వెంకట రంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక యంత్రాలను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు గ్యాస్ట్రో, లివర్ సెంటర్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. పట్టణ జనాభా పెరుగుతున్నందున దూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు లివర్ సెంటర్ ద్వారా అందుతాయని ఆకాంక్షించారు.

కార్తిక వన భోజనాల్లో కలెక్టర్

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 25: కార్తిక వన భోజనాల్లో భాగంగా సోమవారం ప్రీడం పార్క్‌లో డీఆర్డీఏ పీడీ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా అధికారులతో కలిసి తులసీ పూజలో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయానికి భూమిపూజ

మున్సిపల్ కార్యాలయం పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ మల్లయ్య, తదితరులు

అందోల్, నవంబర్ 25: అందోల్-జోగిపేట మున్సిపల్ నూతన కార్యాలయ నిర్మాణం కోసం రూ.6కోట్లతో భవనం నిర్మించనున్నామని చైర్మన్ మల్లయ్య తెలిపారు. అందుకోసం సోమవారం భూమిపూజ చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి సొంత భవనం లేక వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ రూ. 6కోట్లు నిధులు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో స్టేట్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, శంకర్, నాగరాజు, సత్యనారాయణ, ప్రవీణాసంతోష్, దుర్గేశ్, హరికృష్ణగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సత్యం, ప్రవీణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

డాటా ఎంట్రీలో పొరపాట్లు జరగొద్దు

బొల్లారం, నవంబర్ 25: సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వవద్దని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం బొల్లారం మున్సిపాలిటీ తాత్కాలిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో నమోదైన సర్వే వివరాలపై ఆరా తీశారు. మొత్తం 18వేల కుటుంబాలకు 8062 అప్లికేషన్లకు మాత్రమే వివరాలను సేకరించడంపై వివరణ అడిగారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, మేనేజర్ నిర్మలారెడ్డి, ఆర్వో నర్సింలు, మాస్టర్ ట్రైనర్ మహేందర్, ఎన్యూమరేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెల్లో ట్రైనీ అధికారుల అధ్యయనం

గుమ్మడిదల: అన్నారంలో పర్యటిస్తున్న ట్రైనీ అధికారులు

పటాన్‌చెరు, జిన్నారం, గుమ్మడిదల, నవంబర్ 25: ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు పల్లెబాట పట్టారు. గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామాల స్థితిగతులను అధ్యయనం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై గ్రామస్తులతో మాట్లాడి తెలుసుకుంటున్నారు. సోమవారం గుమ్మడిదల మండలంలోని అన్నారంలో, జిన్నారం మండలంలోని కొడకంచిలో, పటాన్‌చెరు మండలంలోని నందిగామలో పర్యటించారు. పాఠశాలలను పరిశీలించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

గుమ్మడిదల వరకు బస్సులు నడిపించాలి

జీడిమెట్ల డిపో మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, నవంబర్ 25: గుమ్మడిదల వరకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కోరుతూ జీడిమెట్ల డిపో మేనేజర్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, విద్యార్థులు చేరుకొని బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. ఇక్కడి నుంచి రోజువారీగా కొద్దిపాటి సంఖ్యలోనే ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సరైన బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని బస్సుల్లో ఫుట్ బోడింగ్‌లో విద్యార్థులు ప్రయాణించాల్సి వస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే సోమవారం జీడిమెట్ల డిపో మేనేజర్‌ను కలిసి బస్సులను గుమ్మడిదల వరకు నడిపించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని బొంతపల్లి వరకు వస్తున్న ఆర్టీసీ ఆర్డినరీ బస్సులను గుమ్మడిదల మండల కేంద్రం వరకు పొడిగించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ అతి త్వరలోనే బస్సులను నడిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆకుల సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి, బుచ్చగారి చంద్రారెడ్డి, సూర్యనారాయణ, నల్తూరు యాదగిరి, బక్క సత్యనారాయణ, ఉదయ్ సాగర్ పాల్గొన్నారు.

సందడిగా వీరభద్రస్వామి ఆలయం

అమ్మవారిని దర్శించుకొని కుంకుమార్చన చేస్తున్న భక్తులు

గుమ్మడిదల, నవంబర్ 25: కార్తికమాసంలో ఆఖరు సోమవారం కావడంతో శైవక్షేత్రాలు భక్తుల తాకిడితో శివ నామస్మరణలతో మార్మోగాయి. జిల్లాలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేతవీరభద్రస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు సమర్పించుకున్నారు. సామూహిక సత్యనారాయణ వ్రతాలు, రుద్రాభిషేకాలు, భద్రకాళీ అమ్మవారివద్ద శ్రీచక్రాలకు సామూహిక కుంకుమార్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఈవో శశిధర్‌గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు.

కానుకుంటలో బోరు బావి తవ్వకం

బోరుబావిని తవ్విస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, నవంబర్ 25: మండలంలోని కానుకుంట గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో బీఆర్ఎస్ యువనేత బోరుబావిని తవ్వించారు. సోమవారం గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో అయ్యప్పస్వామి భక్తులకు, గ్రామ భక్తుల సౌకర్యార్థం గుమ్మడిదల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి బోరుబావి తవ్వించారు. దీనికి ఆపార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ సొంత నిధులతో బోరు మోటరుకు పూజలు చేసి బోరుబావిని తవ్వించారు. నీరు రావడంతో అయ్యప్ప భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. పేదల కోసం నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డిని అభినందించారు. గ్రామ అధ్యక్షుడు ముద్రికాచారి, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, పీ.శ్రీనివాస్‌రెడ్డి, భార్గవచారి, విశాల్‌గౌడ్, గుండగళ్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

గజేంద్ర ఆశ్రమంలో రుక్మిణీ కల్యాణం

గజేంద్ర ఆశ్రమంలో రుక్మిణీ కల్యాణం చేస్తున్న అర్చకులు

సిర్గాపూర్, నవంబర్ 25: మండలం పరిధిలోని అంతర్గాం గజేంద్ర ఆశ్రమంలో రుక్మిణీ సమేత విఠలేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అశేష ప్రజానీకం మధ్య కమనీయంగా కొనసాగింది. స్థానిక ఆశ్రమ పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతీ మహారాజ్ ఆధ్వర్యంలో కల్యాణాన్ని సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. అంతకుముందు స్థానిక హనుమాన్ మందిరం నుంచి పెద్ద ఎత్తున ఊరేగింపుతో ఆశ్రమానికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో పాండురంగ రుక్మిణీ మాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. అనంతరం కల్యాణాన్ని వీక్షించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం, ఆశ్రమమంతా నిండి కిక్కిరిసింది. అనంతరం ప్రజలకు పెద్దఎత్తున అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యం

జహీరాబాద్, నవంబర్ 15: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు, సైన్స్‌పై ఆసక్తి పెంచుకునేందుకు చెకుముకి పోటీలు దోహదం చేస్తాయని జన విజ్ఞాన వేదిక జహీరాబాద్ అధ్యక్షుడు రామచంద్రయ్య అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాలలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

హత్నూరలో..

హత్నూర, నవంబర్ 25: హత్నూరలో విద్యార్థులకు మూఢనమ్మకాలను పారదోలి శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీయాలనే కోణంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 85మంది విద్యార్థులు పాల్గొన్నారు. కొన్యాల, సిరిపురం పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించారు.

అందోల్‌లో..

అందోల్, నవంబర్ 25: సమగ్ర శిక్ష తెలంగాణ, జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో సోమవారం అందోల్ ఎంపీడీవో సమావేశ మందిరంలో చెకుముకి సైన్స్ సంబురాలు-2024 పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను మండల విద్యాధికారి కృష్ణ అభినందించి బహుమతులు అందజేశారు.

సిర్గాపూర్‌లో..

సిర్గాపూర్, నవంబర్ 25: సిర్గాపూర్ హైస్కూల్‌లో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. తమ విద్యార్థులు సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని జీహెచ్ఎం నాగారం శ్రీనివాస్ తెలిపారు.

వరి కొయ్యలను కాల్చవద్దు

వరి కొయ్యలను కాల్చవద్దని రైతులను కోరుతున్న వ్యవసాయాధికారులు

పటాన్‌చెరు, నవంబర్ 25: వరి పంట కోసిన తర్వాత మొదళ్లను కాల్చవద్దని వ్యవసాయశాఖ పటాన్‌చెరు అధికారులు కోరారు. సోమవారం పటాన్‌చెరులో డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మనోహర, మండల వ్యవసాయశాఖ అధికారి శివకుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి దేవీసింగ్ పలు గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పించారు. వరి కోసిన తర్వాత మొదళ్లకు నిప్పుపెడితే తర్వాత పంటకు నష్టం ఏర్పడుతుందన్నారు. నైట్రోజన్, పాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు మంటల వేడికి ఆవిరవుతాయన్నారు. వరి కొయ్యలను కాల్చితే వాయుకాలుష్యం పెరిగి ఊపిరితిత్తులకు హాని జరుగుతుందన్నారు. వరి కొయ్యల అవశేషాలు భూమిలోనే కుళ్లిపోయేలా చూడాలన్నారు. 50 కిలోల ఎస్ఎస్పీ, 10-15 కిలోల యూరియ వరి కొయ్యల అవశేషాలపై చల్లాలని కోరారు. నీటి తడి ద్వారా డీకంపోజింగ్ వేగవంతం అవుతుందన్నారు. రోటావేటర్ వాడి మట్టిలో కలియ దున్నితే పోషకాలు విడుదల అవుతాయని తెలిపారు. 30రోజుల్లో కొయ్యల అవశేషాలు పూర్తిగా కుళ్లిపోతాయని చెప్పారు.

భారత వారసత్వ సంపద విశిష్టమైనది

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 25: భారతదేశ వారసత్వ సంపద విశిష్టమైనదని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా సోమవారం తారా కళాశాల చరిత్ర విభాగం, యువ టూరిజం క్లబ్, ఎన్ఎస్ఎస్, సామాజిక శాస్త్ర విభాగాక సంయుక్త ఆధ్వర్యంలో 'భారత దేశ వారసత్వ సంపద - విశిష్టత' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ శాంతవేణి, గణిత శాస్త్ర అధ్యాపకుడు రామిరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ వేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల డాక్టర్ జోత్స్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడి

జహీరాబాద్, నవంబర్ 25: కూరగాయలు, పండ్లు, పూల తోటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జహీరాబాద్ మండలంలోని దిడ్గి శివారులోని డీడీఎస్-కేవీకే కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త డా.శైలజ, సాయిప్రియాంక అన్నారు. సోమవారం డీడీఎస్-కేవీకే కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ భాగస్వామ్య అంచనా కార్యక్